క్లుప్తంగా

కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



కలెక్టర్‌తో ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి

చీరాల: బాపట్ల కలెక్టర్ విజయకృష్ణన్‌ను చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి బుధవారం ఆమె కార్యాలయంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలానే వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ కూడా శుభాకాంక్షలు తెలిపారు.

విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలి



విద్యార్థులకు ట్రోఫీ అందిస్తున్న ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి

చీరాల అర్బన్: విద్యార్థినులు విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి అన్నారు. స్థానిక వైఎ ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజీ విద్యార్థులు యూనివర్శిటీ స్థాయిలో ప్రతిభ కనబరిచి నేషనల్ క్రాస్ కంట్రీ చాంపియన్‌షిప్‌కు ఎంపికయ్యారు. వారిని అభినందించి రూ.50వేలను ఎమ్మెల్యే అందించారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీలో జరుగుతున్న నాడు–నేడు పనులను పరిశీలించారు. మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బాలినేనిని కలిసిన కృష్ణచైతన్య



బాలినేని శ్రీనివాసరెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న కృష్ణ చైతన్య

అద్దంకి రూరల్: మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే, ఒంగోలు పట్టణ వైఎస్సార్‌సీపీ రీజనల్ కో ఆర్డినేటర్ బాలినేని శ్రీనివాసరెడ్డిని బుధవారం రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, అద్దంకి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

క్వారీల చుట్టూ మొక్కలు పెంచాలి

బల్లికురవ: గ్రానైట్ క్వారీల చుట్టూ పర్యావరణ పరిరక్షణకు మొక్కలు పెంపకాన్ని చేపట్టాలని చీరాల ఆర్డీవో సరోజిని అన్నారు. బుధవారం బల్లికురవ రెవెన్యూలోని ఈర్లకొండ సర్వే నంబర్ 233, 238, 241లో 3.68 హెక్టార్లకు భాను మినరల్స్ ఏర్పాటుకు పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణలో ఆర్డీవో పాల్గొన్నారు. గ్రానైట్ క్వారీలతో పంట పొలాల్లోని రైతులు ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా, దుమ్ము లేవకుండా నీళ్లు కొట్టించాలన్నారు. భద్రతా చర్యలు, నిబంధనలు పాటించాల్సిందేనని హెచ్చరించారు. తహసీల్దార్ పి. సీతారత్నం, పర్యావరణ పరిరక్షణ ఈఈ నాగిరెడ్డి, క్వారీ నిర్వాహకులు, సమీప గ్రామాల సర్పంచ్‌లు, ప్రజలు పాల్గొన్నారు.

ముగిసిన వ్యవసాయ శాఖ విచారణ

బల్లికురవ: మండలంలోని వైదన ఆర్బీకేలో ఇ–పంట నమోదు, ధాన్యం అమ్మకాల్లో జరిగిన అవకతవకలపై బాపట్ల జిల్లా వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టర్ యం. విజయనిర్మల బుధవారం విచారణ చేపట్టారు. ఆర్బీకేలో పని చేస్తున్న వీఏఏ బి. శశిధర్‌నాయక్ 2021 ఖరీఫ్‌లో ధాన్యం అమ్మకాల్లో అవకతవకలకు పాల్పడ్డారని సుమారు 30 మంది రైతులు ఫిర్యాదు చేశారు. మండల వ్యవసాయాధికారి ఎస్‌వీపీ కుమారి, జిల్లా వ్యవసాయశాఖ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ వి. ఫణికుమార్, వీఆర్‌వో, సెక్రటరీలు ఏసయ్య, ప్రసాదరావు పాల్గొన్నారు.

పాస్టర్స్ కమిటీ ఎంపిక

పర్చూరు: రెవరెండ్ దాసరి లూథర్ శాస్త్రి అధ్యక్షతన గాస్పల్ పాస్టర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎంపిక బుధవారం స్థానిక ఖాజాఖీజర్‌లో జరిగింది. అధ్యక్షులుగా రెవ షాలేమ్‌రాజు, ఉపాధ్యక్షులుగా పాపారావు, కోశాధికారిగా సామ్యేల్ జాన్, సెక్రటరీగా శాంతకుమార్, జాయింట్ సెక్రటరీగా సామ్యేలు ఎంపికయ్యారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



మార్టూరులో పంపిణీ చేస్తున్న జెడ్పీ వైస్ చైర్మన్ సుజ్ఞానమ్మ, ఎంపీపీ శాంతిబాయి, సునీతాబాయి



కడవకుదురులో పింఛను పంపిణీ చేస్తున్న సర్పంచ్ శివకుమారి



జె.పంగులూరు: నూతన పింఛన్లు పంపిణీ చేస్తున్న కృష్ణ చైతన్య

మేదరమెట్ల: అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ముందుకు పోతున్నారని శాప్‌నెట్ చైర్మన్, నియోజకవర్గం వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. కొరిశపాడు మండల పరిషత్ కార్యాలయంలో నూతన పింఛన్ల పంపిణీ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. కొత్తగా మంజూరు అయిన 170 పింఛన్లను పంపిణీ చేశారు. ఎంపీపీ సాదినేని ప్రసన్నకుమారి, తహసీల్దార్ లక్ష్మీనారాయణ, ఇన్‌చార్జి ఎంపీడీవో శ్రీలక్ష్మి, సర్పంచ్ విజయకుమార్, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

కడవకుదురులో..

చినగంజాం: కొత్తగా మంజూరైన పింఛనులను బుధవారం సర్పంచ్ గొల్లమూరి శివకుమారి పంపిణీ చేశారు. కార్యదర్శి సూర్యనారాయణ ఆధ్వర్యంలో 19 మందికి అందజేశారు. ఉప సర్పంచ్ నక్కల శ్రీనివాసరావు, వార్డు సభ్యులు బాపమ్మ,గ్రామ పెద్దలు కేసన బాలయ్య, నాగిరెడ్డి వెంకయ్య, విద్యాకమిటీ చైర్మన్ జీవీ రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

మార్టూరు: నూతనంగా మంజూరైన పెన్షన్లను బుధవారం మార్టూరు పంచాయతీ కార్యాలయంలో జెడ్పీ వైస్ చైర్మన్ చుండి సుజ్ఞానమ్మ, ఎంపీపీ భూక్యా శాంతి భాయి, సర్పంచ్ భూక్యా సునీతాబాయి, ఉప సర్పంచ్ కాకోలు రామారావు, స్థానిక నాయకులతో కలిసి పంపిణీ చేశారు. కోలలపూడిలో సర్పంచ్ సతీష్‌కుమార్, కార్యదర్శి లక్ష్మి, నాగరాజుపల్లిలో సర్పంచ్ నరేంద్ర బాబు, మండల ఉపాధ్యక్షుడు దాసం అశోక్ కుమార్, పంచాయతీ కార్యదర్శి మురళీ కృష్ణ, అందించారు. మండలంలో కొత్తగా 332 మందికి నూతనంగా పెన్షన్‌లు మంజూరైనట్లు ఏఓ రాంబాబు తెలిపారు.

పారదర్శకంగా పథకాల పంపిణీ

జె.పంగులూరు: జగనన్న ప్రభుత్వంలో పథకాలు పారదర్శకంగా, పార్టీలకు అతీతంగా అందుతున్నాయని ఏపీ శాప్ నెట్ చైర్మన్, అద్దంకి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ బాచిన కృష్ణచైతన్య అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ రమణమూర్తి అధ్యక్షతన బుధవారం వైఎస్సార్ పింఛన్ కానుకలో భాగంగా నూతనంగా మంజూరు అయిన పింఛన్లను కృష్ణచైతన్య పంపిణీ చేసి ప్రసంగించారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చుకుంటూ పోతోందన్నారు. దేశంలో ఇచ్చిన హామీలను 97 శాతం అమలు చేసింది జగనన్న ప్రభుత్వం అన్నారు. మండలం 226 మందికి నూతన పింఛన్లు మంజూరయ్యాయన్నారు. ఎంపీపీ తేళ్ళ నాగమ్మ, జెడ్పీటీసీ రాయిణి ప్రమీల, మండల ఉపాధ్యక్షులు యర్రం శ్రీనివాసరెడ్డి, రాయిణి వెంకటసుబ్బారావు, సర్పంచ్ గుడిపూడి నాగేంద్రంరామారావు పాల్గొన్నారు.

ఆమంచికి అభినందనలు



ఆమంచిని కలిసిన మాజీ డైరీ చైర్మన్ ఉప్పలపాటి చెంగలయ్య తదితరులు



మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్‌ను సత్కరిస్తున్న తోకల కృష్ణమోహన్

పర్చూరు: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పర్చూరు నియోజకవర్గ సమన్వయకర్తగా ఎంపికైన మాజీ ఎమ్మెల్యే, ఆమంచి కృష్ణమోహన్ ను పందిళ్ళపల్లిలో ఆయన నివాసంలో బుధవారం అధికారులు, వైఎస్సార్‌సీపీ నాయకులు కలిసి అభినందనలు తెలిపారు. తోకల కృష్ణమోహన్, ముప్పాళ్ళ రాఘవయ్య, నియోజకవర్గ మహిళా కన్వీనర్ గోరంట్ల శివకుమారి, మండల మహిళా సంఘం కన్వీనరు తులసీ నాగమణి, ఆకుల హేమంత్, విష్ణుమూర్తి, పర్చూరు ఎస్సై జి.వి.చౌదరి, ఎంపీడీఓ లక్ష్మీదేవి, ఎంఈఓ నాగేశ్వరరావు, కొల్లా రామకృష్ణ, రమణాయపాలెం సర్పంచ్ కె.శ్రీనివాసరెడ్డి, దాసి రూబేన్, కోటేశ్వరరావు, వీరాంజనేయులు, ఎంపీడీఓ సిబ్బంది, మాజీ ఎంపీపీ కోట హరిప్రసాద్, తన్నీరువారిపాలెం సర్పంచ్ ఆళ్ళ వెంకటరావు, జి.పున్నారావు, ఇనగల్లు సర్పంచ్ నరిసెట్టి విపిన్‌బాబు, తులసీ శివనాగేశ్వరరావు, మల్లా శ్రీనివాసరావు, మల్లా శ్రీనివాసరావు, కొనకంచి సుబ్బారావు, కె.నాగేశ్వరరావు, కోట శ్రీనివాసరావు, కో ఆప్షన్ సభ్యులు షేక్ కాలేషా, కంచనపల్లి రమేష్,పేర్ని హరి, కె.రమేష్‌బాబు, రంగి శెట్టి ఆంజనేయులు, తులసీ అప్పారావు, నల్లబోతుల శివ, అడపా వెంకటేశ్వరరావు, బండి రాంబాబు, రత్నరాజు,తదితరులు, పాల్గొన్నారు.

కారంచేడు: ఆమంచి కృష్ణమోహన్‌ను కారంచేడు మండల ప్రజాప్రతిధులు బుధవారం పందిళ్లపల్లిలోని ఆమంచి ఇంటి వద్ద కలిశారు. ఎస్‌ఐ ఎం అనిత పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు.ఎంపీపీ నీరుకట్టు వాసుబాబు, జెడ్పీటీసీ యార్లగడ్డ రజనీ శ్రీనివాసరావు, మాజీ వైస్ ఎంపీపీ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, యార్లగడ్డ పాపారావు, దగ్గుబాటి రామకృష్ణ, యార్లగడ్డ శ్రీకాంత్ పాల్గొన్నారు.

నూతన సారథికి అభినందనల వెల్లువ

మార్టూరు: సీఐ ఫిరోజ్, జెడ్పీ వైస్ చైర్మన్ చుండి సుజ్ఞానమ్మ, ఎంపీపీ భుక్యా శాంతిబాయి, మాజీ డైరీ చైర్మన్ ఉప్పలపాటి చెంగలయ్య, మాజీ ఏఎంసీ చైర్మన్ జాష్టి వెంకట నారాయణ బాబు, మండల కన్వీనర్ పఠాన్ కాలేషావలి, ఎస్సీ సెల్ కన్వీనర్ అట్లూరి సుకుందరావు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, వివిధ హోదాలకు చెందిన ప్రజా ప్రతినిధులు అభినందించారు.

చినగంజాం: ఎస్‌ఐ కట్టా అనూక్, ఈఓపీఆర్డీ కె. స్వరూపరాణి, హౌసింగ్ ఏఈ రాజశేఖర్, పీఆర్ఏఈ దాసు, ఏపీఓ కె. సంతోషం, విద్యుత్‌శాఖ ఏఈ పడవల ఘన నారాయణ, రాష్ట్ర గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల అసోసియేషన్ అధ్యక్షుడు గొల్లమూరి వెంకట రాఘవరెడ్డి, ఎంపీటీసీ ఆమంచి వెంకట సుబ్బారావు, పల్లపోలు లక్ష్మీనారాయణ, సిద్దం నాగమల్లేశ్వరరావు, ఏ. శ్రీరామకృష్ణ, రామాంజనేయులు శుభాకాంక్షలు తెలిపారు.

ఇంకొల్లు (చినగంజాం): ఆమంచికి అభినందనలు అందాయి. ఇంకొల్లు సీఐ వి. సూర్యనారాయణ, ఎస్‌ఐ ఎస్‌కే నాయబ్ రసూల్, తహసీల్దార్ పి. బ్రహ్మయ్య, ఎంపీడీఓ సీహెచ్ కృష్ణ, మాజీ ఎంపీపీ డాక్టర్ బోడావుల శ్యాంసుందర్, ఎలియాజర్, అడపా సుధాకరరెడ్డి, పొదిలి రాఘవ, కాసు పిచ్చిరెడ్డి, సురేష్ రెడ్డి , గద్దల మహేష్, నూతలపాటి బలరాం, తూమాటి చలమయ్య, డేవిడ్, సునీల్, శ్రీనివాసరావు ఉన్నారు.



మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్‌కు అభినందనలు తెలుపుతున్న పర్చూరు నేతలు



ఇంకొల్లు మాజీ ఎంపీపీ శ్యాంసుందర్ తదితరులు

ఘనంగా బ్రెయిలీ జయంతి



కుంకలమర్రులో మాట్లాడుతున్న చైర్మన్ పద్మావతి



అద్దంకి: బ్రెయిలీ చిత్ర పటానికి నివాళి అర్పిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు



మార్టూరులో స్వీట్లు పంపిణీ చేస్తున్న రోటరీ క్లబ్ సభ్యులు

అద్దంకి: అంధుల పాలిట దేవుడు లూయిస్ బ్రెయిలీ అని గొరకాయపాలెం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రంగిశెట్టి శ్రీనివాసరావు అన్నారు. స్థానిక భవిత కేంద్రంలో బుధవారం నిర్వహించిన లూయిబ్రెయిలీ జయంతి వేడుకల్లో మాట్లాడారు. బ్రెయిలీ తన బాల్యంలో నాలుగో ఏట ప్రమాదవశాత్తు రెండు కళ్లను పోగొట్టుకుని పూర్తిగా గుడ్డివాడయ్యారన్నారు. అనంతరం ఆరు చుక్కల లిపిని కనుగొని అంధుల పాలిట ఆశాజ్యోతిగా నిలిచాడని చెప్పాడు. ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎంఈవో కార్యాలయ సిబ్బంది, ఎంఐఎస్ కో ఆర్డనేటర్ మాడుగుల శ్రీనివాసరావు, అక్కోంటెంట్ షేక్ సైదా, ఐఈఆర్‌టీ ఉపాధ్యాయులు కొంగల శ్రీనివాస్, పాలపర్తి యేనా, భవిత విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంకొల్లు (చినగంజాం): మండల విద్యాశాఖాధికారి ఎంవీ సత్యనారాయణ స్థానిక భవిత విద్యా వనరుల కేంద్రంలో లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఉర్దూ స్కూల్ ప్రధానోపాధ్యాయులు బి. హరేరామరెడ్డి, నక్కలపాలెం ప్రధానోపాధ్యాయులు సీహెచ్ శివరాం, రిసోర్స్ పర్సన్ వల్లేరు వీరయ్య, వి. కృష్ణారావు పాల్గొన్నారు.

మార్టూరు: రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక భవిత బ్లైండ్, మానసిక వికలాంగుల పాఠశాలలో బ్రెయిలీ చిత్రపటానికి నివాళులర్పించారు. కొర్రపాటి ఖాజారావు, ఇతర ప్రతినిధులు ఖాజా హుస్సేన్, రావి అంకమ్మచౌదరి పాల్గొన్నారు.

కారంచేడు: అంధులకు ప్రపంచాన్ని చూపించిన ఘనత లూయిస్ బ్రెయిలీ అని ఎంఈఓ ఎంవీ సత్యనారాయణ అన్నారు. బుధవారం భవిత కేంద్రం వద్ద బ్రెయిలీ 214వ జయంతి వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. దివ్యాంగ చిన్నారులకు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. కుంకలమర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ పద్మావతి అధ్యక్షతన నిర్వహించారు.

బల్లికురవ: అంధులు, దివ్యాంగులు లూయిస్ బ్రెయిలీని ఆదర్శంగా తీసుకోవాలని వైదన హెచ్‌ఈ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధవి కోరారు. బుధవారం భవిత కేంద్రంలో నివాళులర్పించారు. ఐఈఆర్టీ నాగబాబు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి



లబ్ధి పత్రాలను అందిస్తున్న కరణం వెంకటేష్

చీరాల: నియోజకవర్గంలోని సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామని వైఎస్సార్‌సీపీ చీరాల నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ అన్నారు. బుధవారం 13,14 వార్డుల్లోని థామస్‌పేట, హైయర్‌పేట సచివాలయ పరిధిలో గడప గడప కార్యక్రమం నిర్వహించారు. అర్హత ఉండి సాంకేతిక కారణాలతో పథకాలు అందకపోయిన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. వైస్ చైర్మన్ జైసన్ బాబు, మున్సిపల్ కమిషనర్ ఐసయ్య, థామస్‌పేట నాయకులు కట్టా చంద్ర, కొణిదల బుజ్జి, దేవరపల్లి మేరి, ఎర్రిచర్ల తిమోతి, దేవరపల్లి దావీదు, సలగల అమృతరావు, వాసిమళ్ళ వాసు, శ్రీను, కిషోర్, సయ్యద్ అమీర్, షేక్ అల్లాబక్షు, షేక్ మహిముద్, షేక్ మస్తాన్‌వలి, పీఏసీఎస్ చైర్మన్ పల్లపోలు శ్రీనివాసరావు, ఆర్బీకే చైర్మన్ కావూరి రమణారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతే జగనన్న ధ్యేయం



కొమ్మినేనివారి పాలెంలో పర్యటిస్తున్న కృష్ణచైతన్య

బల్లికురవ: రాష్ట్రంలోని పేదల అభ్యున్నతే ధ్యేయంగా పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, అద్దంకి వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా బుధవారం కొమ్మినేనివారిలెంలో ఎస్సీ, బీసీ, ఓసీ కాలనీల్లో పర్యటించారు. చంద్రబాబు రోడ్ షోలు, బహిరంగ సభల పేరిట ప్రజల ప్రాణాలను బలితీసుకుంటున్నారు. మండల కన్వీనర్ చింతల పేరయ్య, జెడ్పీటీసీ చింతల అంజలి శ్రీనివాస్, ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి, సర్పంచ్ యర్రా శాంతమ్మ, సొసైటీ అధ్యక్షుడు దర్శి రామకృష్ణారావు, స్థానిక నేతలు దర్శి ఆదినారాయణ, శ్రీరామమూర్తి, గోగినేని వేణు, వెంకట రామాంజనేయులు, కూరేటి వీరాంజనేయులు, ఎంపీడీవో సిహెచ్ కృష్ణ పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలు పండగలా నిర్వహించుకోవాలి

మేదరమెట్ల: సంక్రాంతి పండగ సందర్భంగా బాచిన కృష్ణచైతన్య యూత్ సభ్యుల ఆధ్వర్యంలో కొరిశపాడు మండలంలోని మేదరమెట్ల గాంధీ నగర్‌లో నిర్వహించే క్రికెట్ పోటీలు పండగలా నిర్వహించుకోవాలని శాప్‌నెట్ చైర్మన్, నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. సంక్రాంతి కప్ పేరుతో నిర్వహిస్తున్న జిల్లాస్థాయి టెన్నిస్‌బాల్ క్రికెట్ పోటీలను బుధవారం ప్రారంభించారు. రూ.30,116, రూ.20,116, రూ.10,116 బహుమతులుగా అందిస్తామని తెలిపారు. సర్పంచ్ బొనిగల ఎలిశమ్మ, మాజీ సర్పంచ్ జజ్జర ఆనందరావు, ఏఎంసీ మాజీ వైస్‌చైర్మన్ కోయి అంకారావు, మండలంలోని వైఎస్సార్‌సీపీ నాయకులు, నిర్వాహకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

పెరటి కోళ్లతో పౌష్టికాహారం

బల్లికురవ: వైఎస్సార్ క్రాంతి పథం ద్వారా అందజేస్తున్న పెరటి కోళ్ల పెంపకంతో బాలింతలు, గర్భిణులకు పౌష్టికాహారం అందించవచ్చని సంతమాగులూరు ఏఎంసీ చైర్మన్, మండల కన్వీనర్ చింతల పేరయ్య అన్నారు. బుధవారం బల్లికురవలో 100 యూనిట్లను ఒక్కో యూనిట్‌లో 12 పెరటి కోళ్ల చొప్పున పంపిణీ చేశారు. ఏపీఎం సురేంద్రబాబు మాట్లాడుతూ కోళ్లు 50 రోజుల తర్వాత 6 నెలలపాటు గుడ్లు పెడతాయన్నారు. మెడికల్ కిట్, 50 కేజీల దాణా అందిస్తున్నట్లు చెప్పారు. ఈవోఆర్డీ జి. సీతామహాలక్ష్మి, సీసీలు ప్రమీల, శోభన్‌బాబు, విజయరాణి పాల్గొన్నారు.

నేత్రదానంతో ఇద్దరికి కంటి చూపు



అద్దంకి: ఒకరి నేత్రదానంతో ఇద్దరు అంధులకు కంటి చూపు ప్రసాదించవచ్చని రోటరీ క్లబ్ ఆఫ్ శింగరకొండ అధ్యక్షుడు సందిరెడ్డి శ్రీనివాసరావు అన్నారు. పట్టణంలోని కాకానిపాలేనికి చెందిన మానికొండ అంజమ్మ మృతి చెందగా, ఆమె కారిన్లయాను కుమార్తె ఎం. పద్మావతి, శ్రీనివాసరావు, రావిపాటి శైలజ, రాంబాబు అనుమతితో శంకర్ కంటి వైద్యశాలకు చెందిన డాక్టర్ శైలజ సేకరించారు. అంజమ్మ కుటుంబ సభ్యులను డాక్టర్‌తోపాటు, రోటరీ క్లబ్ ఆఫ్ శింగరకొండ సభ్యులు అభినందించారు. కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి చిన్ని మురళీకృష్ణ, కోశాధికారి తమ్మన శ్రీనివాసరావు ఉన్నారు.

సంక్షిప్తం

ఎత్తిపోతల పథకం ప్రారంభం రేపు



వెలమవారిపాలెంలో ముస్తాబైన ఎత్తి పోతల పథకం

బల్లికురవ: మండలంలోని వెలమవారి పాలెం సమీపంలోని గుండ్లకమ్మపై రూ. 8.75 కోట్లతో పథకాన్ని శుక్రవారం మధ్యాహ్నం ప్రారంభిస్తున్నట్లు ఎంపీడీవో సీహెచ్ కృష్ణ వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చింతల పేరయ్య బుధవారం తెలిపారు. మైలవరం గ్రామాలకు చెందిన 1036 ఎకరాల ఆయకట్టు చివరి భూములకు నీరందించేందుకు ఏర్పాటు చేసిన ఈ పథకాన్ని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున, రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్ బాచిన కృష్ణచైతన్య కలెక్టర్ విజయకృష్ణన్ చేతుల మీదుగా ప్రారంభిస్తారన్నారు.

చికిత్సాలయం సేవలు వినియోగించుకోండి

మేదరమెట్ల: వైఎస్సార్ మెబైల్ చికిత్సాలయం ద్వారా అందించే సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ప్రాసంగులపాడు పీహెచ్‌సీ డాక్టర్ కె.శశికళఅన్నారు. రావినూతలలో బుధవారం ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించి మందులు అందచేశారు. ఆరోగ్య పర్యవేక్షకులు, ఆరోగ్య, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

12 నుంచి బ్యాడ్మింటన్ పోటీలు

జె.పంగులూరు: ముప్పవరం కల్చరల్ క్లబ్ 9 వ వార్షికోత్సవం సందర్భంగా, అద్దంకి నియోజకవర్గ స్థాయిలో బ్యాడ్మింటన్ పోటీలు ఈ నెల 12 నుంచి జరుగుతాయని నిర్వాహకలు ఒక ప్రకటనలో తెలిపారు. రూ. 30 వేలు, రూ. 20 వేలు, రూ. 10 వేలు, రూ. 5 వేలు వరుస బహుమతులుంటాయని చెప్పారు. సక్రాంతి రోజు ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 9666777529, 9398130066 నంబర్లను సంప్రదించాలని కోరారు.

విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ

యద్దనపూడి: ప్రస్తుత పోటీ ప్రపంచానికి తగినట్లుగా సాంకేతిక విద్యావిధానాలతో విద్యను అందించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్నారని యద్దనపూడి సర్పంచ్ వల్లేరు రేణుక తెలిపారు. బుధవారం మండల కేంద్రమైన యద్దనపూడిలోని సాంఘిక సంక్షేమశాఖ గురుకుల పాఠశాలలోని 8వ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం అందించిన ట్యాబ్‌లను పంపిణీ చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ కె. ప్రమీల, బాలకోటేశ్వరావు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

పర్చూరు: పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ మేకా ఆనందకుమారి అన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో నూతనంగా మంజూరైన పింఛన్లు ఎంపీడీఓ లక్ష్మీదేవి అధ్యక్షత జరిగిన సభలో పంపిణీ చేశారు. 290 మందికి నూతనంగా మంజూరయ్యాయి. సర్పంచ్ మల్లా అంజమ్మ, వైస్ ఎంపీపీలు కోట ప్రసన్న, పాలేరు వీరయ్య పాల్గొన్నారు.

ప్రమాదాలు జరగకుండా చర్యలు

పర్చూరు: మండల కేంద్రం పర్చూరు నుంచి నూతలపాడు వెళ్లే ఆర్అండ్‌బీ రోడ్డు మార్జిన్ తవ్వడం వల్ల ప్రమాదాల నివారణకు పోల్స్, సిప్స్ బస్తాలకు రేడియం స్టిక్కర్లు వేసినట్లు ఎస్సై జి.వి. చౌదరి బుధవారం తెలిపారు. వాహనదారులు జాగ్రత్తగా నడపాలని, మంచులో నెమ్మదిగా వెళ్ళాలని సూచించారు. కుటుంబాల్లో విషాదం కలగకుండా అప్రమత్తంగా మెలగాలని కోరారు.

వలంటీర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

యద్దనపూడి: కలెక్టర్ ఉత్తర్వుల మేరకు మండలంలోని 2 గ్రామ సచివాలయాల్లో 3 వలంటీర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఎంపీడీఓ కృష్ణకుమారి తెలిపారు. అనంతవరం గ్రామంలో 1, యనమదలలో 2 పోస్టులకు ఈ నెల 24న ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆసక్తిగలవారు దరఖాస్తు చేసుకోవాలన్నారు.